## డ్రైన్‌లో పడి మహిళా కానిస్టేబుల్ మృతి


శ్రీదేవి (ఫైల్)

భద్రాచలం, సెప్టెంబర్ 30 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో బందోబస్తులో విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి(35) ప్రమాదవశాత్తు డ్రైన్‌లో పడి మృతిచెందిన ఘటన భద్రాచలం పట్టణంలో శనివారం చోటుచేసుకున్నది. పట్టణ సీఐ నాగరాజ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం పోలీస్ కంట్రోల్‌రూంలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీదేవి భద్రాచలంలో మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా భద్రాచలంలో బందోబస్తులో భాగంగా విధులు నిర్వహిస్తున్నది. మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో రామాలయం వద్ద ఉన్న వాహనాల పార్కింగ్ ప్రదేశం నుంచి అన్నదానం సత్రం వైపు నడుచుకుంటూ వస్తున్నది. ఈ క్రమంలో ఒక్క సారిగా కురిసిన భారీ వర్షానికి రోడ్డు అంతా జలమయమైంది. దీంతో డ్రైన్ కనప డకపోవడంతో ఆమె ప్రమాదవశాత్తు డ్రైన్‌లో పడి కొట్టుకుపోయింది. ఆమె మృత దేహం విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న స్లూయిస్‌లో కనిపించడంతో పోలీసులు ఎన్డీఆ ర్‌ఎఫ్ సిబ్బంది సాయంతో మృతదేహాన్ని తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, రేగా కాంతారావు, ఎంపీ మాలోత్ కవిత, భద్రాచలం నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తదితరులు శ్రీదేవి మృతదేహాన్ని సంద ర్శించి నివాళులర్పించారు.

## పిడుగుపాటుకు వృద్ధుడు..

దుమ్ముగూడెం, సెప్టెంబరు 30: పిడుగుపాటుకు ఓ వృద్ధుడు మృతిచెందిన ఘటన సింగవరంలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పాయం పుల్లయ్య(60) శనివారం పశువులను మేపేందుకు గ్రామ శివారులోకి వెళ్లాడు. ఈక్రమంలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఉన్నపాటుగా పిడుగుపడి పుల్లయ్య తీవ్ర అస్వస్థతకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి..

టేకులపల్లి, సెప్టెంబర్ 30: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటన మండ లంలోని పాతతండాలో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై గన్‌రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంపురం పంచాయతీ పరిధి పాత తండాకు చెందిన గుగులోత్ హతిరాం(37) ఉదయం ఇంట్లో ఉన్న దండెం మీద (ఐరన్ తీగ)బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో రెండు చేతులు కాలి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. కుటుంబ సభ్యులు స్థానికుల సహాయంతో కొత్త గూడెం తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య మమత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

## బస్సు ఢీకొని మరొకరు..

కూసుమంచి, సెప్టెంబర్ 30 : రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొట్ట డంతో అక్కడికక్కడే మృతిచెందిన ఘటన శనివారం పాలేరులో చోటుచేసుకు న్నది. పోలీసుల వివరాల ప్రకారం.. కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామానికి చెందిన ఎల్లావుల వెంకన్న(65) పొలానికి పోయి వస్తుండగా రోడ్డు దాటుతున్న సమయంలో హైదరాబాద్ నుంచి ఖమ్మం వైపు వస్తున్న మధిర డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. కూసు మంచి ఎస్సై రమేశ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వెంకయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## సహోద్యోగుల సహకారం మరువలేనిది

### ఇల్లెందు ఏరియా ఇన్‌చార్జ్ జీఎం శ్రీనివాస్


సన్మానిస్తున్న ఇన్‌చార్జ్ జీఎం శ్రీనివాస్

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 30: సింగరేణి సంస్థలో సహోద్యోగుల సహకారం మరువలేనివని ఇల్లెందు ఏరియా ఇన్‌చార్జ్ జీఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం జీఎం కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందుతున్న అయితరాజు శ్రీనివాసరావును శాలువా కప్పి సన్మానించారు. శ్రీనివాసరావు శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో ఇంజినీర్ ఆర్‌వీ నరసింహారాజు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం సర్వే బాలాజీనాయుడు, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, యాదగిరి, లచ్చిరాం, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శం

రామవరం, సెప్టెంబర్ 30: మహ్మద్ ప్రవక్త జీవితం అందరికీ ఆదర్శమని, మానవ సమాజంలో సకల చెడులను దూరం చేసి మానవతా విలువలతో కూడిన సత్సమాజ నిర్మాణానికి ప్రవక్త పునాది వేశారని జేఐహెచ్ జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్ఞాని అన్నారు. రుద్రంపూర్ మసీద్ ఏ ఖుష్టబాలో నిర్వహించిన ప్రార్థనలో ఆయన మాట్లాడారు. మానవులందరూ సమానమేనని ప్రవక్త చాటి చెప్పాడన్నారు. సమాజంలో కుల, మత, జాతి వివక్షకు తావు ఉండకూడదన్నారు. ప్రార్థనలో షేక్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ మాజీద్, రబ్బాని, సోను, షమీం, మసీద్ ఇమాం అబరార్ పాల్గొన్నారు.

# తొమ్మిదేండ్లలో సత్తుపల్లిలో ఎనలేని అభివృద్ధి

- సీఎం కేసీఆర్ సహకారంతోనే సాధ్యమైంది
- ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- భారీగా పెరిగిన భూగర్భ జలాలు
- ఎంపీ బండి పార్థసారథిరెడ్డి
- దేశంలో ఏకైక రైతు నాయకుడు కేసీఆర్
- ఎంపీ నామా నాగేశ్వరరావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాజ్యసభ సభ్యుడు పార్థసారథిరెడ్డి, ఎంపీ నామా నాగేశ్వరరావు

సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 30 : సత్తుపల్లి నియోజకవర్గం తొమ్మిదేళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని, సీఎం కేసీఆర్ సహకారంతోనే ఇది సాధ్యమైందని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. శనివారం సత్తుపల్లికి రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖా మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే సండ్ర మాట్లాడారు. కేసీఆర్ సహకారంతోనే సత్తుపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకున్నామని, తెలంగాణ వచ్చాక నియోజకవర్గం ఎలా అభివృద్ధి చెందింది, రాకముందు ఎలా ఉండేది ప్రతిఒక్కరూ గమనించాలని అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మట్టిలేని రోడ్డు ఉందంటే అది కేసీఆర్ గొప్పతనమేనన్నారు. మరో పక్క మంత్రి కేటీఆర్ చొరవతో తొమ్మిదేండ్లలో సత్తుపల్లి నియోజకవర్గంలో రూ.1000 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని కొనియాడారు. సత్తుపల్లి పట్టణాభివృద్ధి కోసం కేటీఆర్ ప్రత్యేకించి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. సత్తుపల్లిలో ఎన్‌టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవకాశం దక్కడం గొప్ప వరమన్నారు.

### భారీగా పెరిగిన భూగర్భజలాలు

#### ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతం ఇంతలా అభివృద్ధి చెందుతుందని ఊహించలేదన్నారు. తన సొంత మండలం వేంసూరు అప్పుడు కరువు మండలంగా ఉండేదని, నేడు భూగర్భ జలాలు బాగా పెరిగాయన్నారు. 108కి ఫోన్‌చేస్తే ఆలస్యంగానైనా వస్తుందేమో కానీ సమస్యపై ఎమ్మెల్యే సండ్రకు ఫోన్‌చేస్తే వెంటనే స్పందించే నేత అని కొనియాడారు.

### దేశంలో ఏకైక రైతు నాయకుడు కేసీఆర్

#### ఎంపీ నామా నాగేశ్వరరావు

దేశంలోనే ఏకైక రైతు నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని, పార్లమెంట్‌లో రైతులపక్షాన పోరాడాలని నాకు సీఎం కేసీఆర్ పదే పదే చెప్పేవారన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యటనలు చేసి అనేక ఐటీ కంపెనీలు పెట్టించిన నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించి తెలంగాణ అభివృద్ధికి మరింత పాటుపడాలని కోరారు.

## డీజీఎం సేవలు అభినందనీయం

### జీఎం పర్సనల్ కే.బసవయ్య

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 30: సింగరేణి సంస్థలో క్లర్క్‌గా పదవి నుంచి వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి పొంది వివిధ హోదాల్లో, వివిధ ఏరియాల్లో 34 సంవత్సరాల పాటు ఆదర్శ అధికారిగా కార్మికుల మన్ననలు అందుకున్న డీజీఎం పర్సనల్ ధన్వాల్ శ్రీనివాస్ సేవలు అభినందనీయమని జీఎం పర్సనల్ కే.బసవయ్య అన్నారు. స్థానిక కేసీవోఏ క్లబ్‌లో శనివారం ధన్వాల్‌కు శాలువా కప్పి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో జీఎం పర్సనల్ ఈ సెల్ కవితా నాయుడు, ఏజీఎం పర్సనల్ కే.శ్రీనివాసరావు, డీజీఎం పర్సనల్ విలాస్ శ్రీనివాస్ పుత్దార్, ఎస్‌వీ రావు, పర్సనల్ మేనేజర్లు ముకుంద సత్యనారాయణ, వైవీఎల్ వరప్రసాద్, రాజగోపాల్, డీవైపీఎంలు కే.శివకుమార్, అనిల్, నాగేశ్వరరావు, సంతోష్‌కుమార్, సత్యనారాయణ, జీకే కిరణ్‌కుమార్, టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లకు జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

### ఉత్తర్వులు జారీ చేసిన డైరెక్టర్(పా) బలరాం

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 30: సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న 2,266 మందికి సంస్థ తీపి కబురు అందించింది. ఏడాదిలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు పనిచేసిన వారికి, ఉపరితల గనులు, విభాగాల్లో కనీసం 240 రోజులు పని చేసి బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం సంస్థ సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ (పా) బలరాం ఉత్త ర్వులు జారీ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్1వ తేదీ నుంచి వీరందరినీ జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. దీనిపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు 2017 నుంచి ఇప్పటి వరకు జనరల్ మజ్దూర్లుగా 13,981 మంది రెగ్యులరైజ్ అయ్యారు.

## మణుగూరు ఏరియాలో సింగరేణి డైరెక్టర్ పర్యటన


మాట్లాడుతున్న సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు

మణుగూరు టౌన్, సెప్టెంబరు 30: సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్‌ఎం) డి.సత్యనారాయణరావు శనివారం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి ఏరియాలో పర్యటించారు. వర్క్‌షాప్‌లో యంత్రాల మరమ్మతులను పరిశీలించారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాల్లో కలియదిరిగారు. ఆసుపత్రికి వచ్చే సింగరేణి కార్మికులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. పర్యటనలో జనరల్ మేనేజర్(ఈఅండ్‌ఎం) ఫిట్జ్ గిరాల్డ్, ఎస్వోటూ డైరెక్టర్ కేశవరావు, ఏరియా ఇంజినీర్ నర్సిరెడ్డి, పీకేవోసీ మేనేజర్ రాంబాబు, ప్రాజెక్ట్ ఇంజినీర్ రవీందర్‌రావు, ఇన్‌చార్జి ప్రాజెక్టు ఇంజినీర్ శ్రీనివాసరావు, మధుసూదన్ ఉన్నారు.

## సింగరేణిలో 97 శాతం బొగ్గు ఉత్పత్తి

### సెప్టెంబర్‌లో సంస్థ వ్యాప్తంగా 91 శాతం ఉత్పత్తి


ఓపెన్‌కాస్టు గనుల్లో బొగ్గు ఉత్పత్తి

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 30: సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 97 శాతం ఉత్పత్తి సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక వర్షపాతం ఉన్నప్పటికీ సీఎండీ శ్రీధర్ దిశా నిర్దేశంతో డైరెక్టర్ల సూచనలతో అన్ని ఏరియాల జీఎంలు పక్కా ప్రణాళికలతో కార్మికులు, యంత్రాల సాయంతో ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే సెప్టెంబర్‌లో 91 శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించారు.

### మణుగూరు ఏరియాలో 111శాతం..

మణుగూరు టౌన్, సెప్టెంబర్ 30: సింగరేణి మణుగూరు ఏరియాకు సెప్టెంబర్‌కు నిర్దేశించిన లక్ష్యంలో 111శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలో శనివారం వివరాలు వెల్లడించారు. ఉత్పత్తి లక్ష్యం 8.88 లక్షల టన్నులకు 9,89,464 లక్షల టన్నులు ఉత్పత్తి చేశామన్నారు. ఓవర్ బర్డెన్ వెలికితీత లక్ష్యంగా 14లక్షల క్యూబిక్ మీటర్లు కాగా 8.98 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీశామన్నారు. వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 54,30,200 లక్షల టన్నులకు ఇప్పటికే 67,52,242 లక్షల టన్నులు ఉత్పత్తి చేశామన్నారు. బొగ్గు ఉత్పత్తి శాతం 124గా నమోదు చేశామన్నారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం వీసం కృష్ణయ్య, ఇతర అధికారులు డి.వెంకటేశ్వర్లు, వెంకట్‌రావు, వీరభద్ర రావు, రమేశ్, సింగు శ్రీనివాస్, షబ్బీరుద్దీన్ పాల్గొన్నారు.

### కొత్తగూడెం ఏరియాలో 115 శాతం..

రామవరం, సెప్టెంబర్ 30 : సింగరేణి కొత్తగూడెం ఏరియాకు యాజమాన్యం సెప్టెంబర్‌కు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో 115శాతం సాధించామని ఏరియా జీఎం శాలెంరాజు తెలిపారు. శనివారం ఏరియాలోని ఆయన చాంబర్‌లో వివరాలు వెల్లడించారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యం9.39 లక్షల టన్నులు కాగా 10.83 లక్షల టన్నులు ఉత్పత్తి చేశామన్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యం 59.31 లక్షల టన్నులకు ఇప్పటికే 67.61 లక్షల టన్నుల ఉత్పత్తి చేశామన్నారు. ఉత్పత్తి శాతం 114గా నమోదు చేశామన్నారు. సమావేశంలో ఎస్వోటూ జీఎం జీవీ కోటిరెడ్డి, ఏజీఎం దుర్గాప్రసాద్, ఏజీఎం సివిల్ సీహెచ్ రామకృష్ణ, ఏజీఎం ఫైనాన్స్ సుమలత, ఏజెంట్ పీవీకే 5 ఇంక్లైన్ బి.రవీందర్ పాల్గొన్నారు.

## గణేశ్ మండపాల్లో అన్నదానం

రామవరం, సెప్టెంబర్ 30 : సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ పంచాయతీలోని నాళ్ల ఏరియా గణపతి నవరాత్రి ఉత్సవ మండపం వద్ద శనివారం జరిగిన అన్నదానంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఎస్‌వోటు జీఎం కోటిరెడ్డి, ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొన్నారు. భక్తులతో కలిసి వారు భోజనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుమ్మడి సాగర్, నిమ్మల రాజేశ్వరరావు, మోహన్‌రెడ్డి, మైస రాజేశ్, గోపి కుమార్, గౌస్, నిమ్మల సాగర్,ఆ ముదాల అనీల్, మున్ను, కమిటీ సభ్యులు అశోక్, లక్ష్మణ్, శ్రీనివాస్, గౌతమ్, అనిల్, వాసు, లక్ష్మణ్, రాజయ్య, మోహన్, జునేత్, దినేశ్, మల్లికార్జున్, సుమంత్, హనుమంతు, ప్రసాద్ పాల్గొన్నారు.